క్లుప్తంగా

కళింగాంధ్రా సాహిత్య సభకు మంత్రి ధర్మానకు ఆహ్వానం



మంత్రి ధర్మానకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ఈ నెల 16, 17 తేదీల్లో జరగనున్న కళింగాంధ్రా సాహిత్య సమాలోచన, వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కార గ్రహీతల సత్కార సభకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు మంత్రిని కమిటీ సభ్యులు సోమవారం కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ధర్మానను కలిసిన వారిలో రచయితలు అట్టాడ అప్పలనాయడు, డాక్టర్ నల్లి ధర్మారావు, గురుగుబెల్లి లోకనాథం, డాక్టర్ పైడి మహేశ్వరరావు, శ్రీనివాస్ పట్నాయక్ ఉన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం జగన్నాథరావు

లావేరు: రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో లావేరు హైస్కూల్‌కు చెందిన 15 మంది విద్యార్థులు పతకాలు సాధించారని హెచ్ఎం పి.జగన్నాథరావు అన్నారు. విద్యార్థులు, పీడీ రవికుకుమార్‌ను హెచ్ఎం, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. గుంటూరులో జరిగిన 17 ఏళ్ల విభాగంలోనూ, నంద్యాలలో జరిగిన 14 ఏళ్ల విభాగంలోనూ కాంస్య పతకాలు సాధించారన్నారు. 9వ తరగతి విద్యార్థి అనిల్‌కుమార్ ప్రతిభ చూపడంతో జనవరిలో నిర్వహించనున్న 67వ జాతీయ పాఠశాలల క్రీడల బేస్‌బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు మీసాల శ్రీనివాసరావు, పీడీ కె.రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి, కార్యవర్గ సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, గ్రామం యూనిట్‌గా బాల్య వివాహాల నియంత్రణే లక్ష్యంగా కమిటీలు పని చేయాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా మండల స్థాయి బాలల సంక్షేమ, రక్షణ కమిటీని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా ఎంపీపీ వ్యవహరించనున్నారు. తహసీల్దార్ టి.సత్యనారాణ, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి పాపినాయుడు, వెలుగు ఏపీఎం రామూర్తి, ఏఎస్సై కృష్ణ, ఎంఈఓ పున్నయ్య, వైద్యాధికారి ఉషశ్రీ పాల్గొన్నారు.

ఆర్‌బీకేలకు మెటీరియల్ పంపిణీ



సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండలంలోని 27 రైతు భరోసా కేంద్రాలకు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన మెటీరియల్‌ను మండల వ్యవసాయాధికారిణి ఉషాకుమారి సిబ్బందికి సోమవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన పోస్టర్లతో పాటు ఫింగర్‌ప్రింట్ డివైజ్‌ను టీఏలకు అందించారు.

అరసవల్లిలో లింగార్చన



లింగార్చన నిర్వహిస్తున్న అర్చకుడు సాందీపశర్మ

అరసవిల్లి: అరసవిల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం, మాస శివరాత్రి సందర్భంగా మహాలింగార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. అనివేటి మండపంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఇప్పిలి సాందీపశర్మ లింగార్చన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఈవో వి.హరిసూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా పరిశీలన

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ గ్రామ సచివాలయం పరిధిలోని 282, 283, 284, 288 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ఓటర్ జాబితాలను ఈఆర్వో/ఈటీపీఆర్డీ కె.ఈశ్వరి సోమవారం పరిశీలించారు. స్థానిక నాయకుల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు.

ఆధ్యాత్మిక శోభ



శ్రీకాకుళం కల్చరల్: ప్రత్యేక అలంకరణలో రాజరాజేశ్వరీదేవి



ఎచ్చెర్ల: కుంచాలకుర్మయ్యపేటలోని కోటి శివలింగాల ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలో సుగంధ ద్రవ్యాలతో శివకామేశ్వర స్వామికి అభిషేకం

కార్తీకమాసం ఆఖరి సోమవారం, మాసశివరాత్రి సందర్భంగా ఆధ్యాత్మికశోభ నెలకుంది. తెల్లవారుజామునుంచే భక్తులు శివాలయాలకు వెళ్లి అభిషేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శివనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. భారీగా తరలివచ్చిన భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీకాకుళం గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరస్వామిని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. స్వామికి 11వేల రుద్రాక్షలతో అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. రాజరాజేశ్వరీ అమ్మవారిని కూడా ప్రత్యేకంగా పూలతో అలంకరించారు.



శ్రీకాకుళం కల్చరల్: కొన్నావీధి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు



గార: అంపోలు రాజరాజేశ్వరి సహిత అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు చేస్తున్న దంపతులు



బొదిరీపురంలో తుల్జాభవానికి సామూహిక రుద్రాభిషేకాలు



శ్రీకాకుళం కల్చరల్: కొన్నావీధిలోని భీమేశ్వరునికి పూజలు

రాష్ట్రంలో సంక్షేమ పాలన



శ్రీకాకుళం రూరల్: బ్రోచర్లను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



పెద్దమురపాకలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



గార: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కొయ్యాం గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు డిస్‌ప్లే బోర్డు ప్రదర్శించి, సహపంక్తి భోజనం, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 నుంచి గ్రామాల్లో స్థానిక స్వపరిపాలన ప్రారంభమైందన్నారు. మళ్లీ పూర్తిస్థాయి ప్రగతి, దేశంలో నంబర్ వన్ రాష్ట్రం కావాలంటే ముఖ్య మంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, నాయకులు బి.మారావు, జి.రామారావు, ఎం.జగదీష్, డి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

జగన్నాథవలసలో..

జి.సిగడాం: గ్రామ స్వరాజ్యం సీఎం జగన్‌తోనే సాధ్యమని ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ అన్నారు. జగన్నాథవలస గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సర్పంచ్‌లు బాణాన సూర్యనారాయణ, మావిడి శ్రీనివాసరావు, భూపతి సురేష్‌కుమార్, మామిడి బలరాం, పీఏసీఎస్ చైర్మన్ పల్లేటి సన్యాసిరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెద్దమురపాకలో..

ఎచ్చెర్ల, లావేరు: లావేరు మండలం పెద్దమురపాకలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు మహంతి విజయలక్ష్మి, స పైల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



జి.సిగడాం: జగన్నాథవలసలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు



రణస్థలం మండలం కృష్ణాపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

కృష్ణాపురంలో..

ఎచ్చెర్ల క్యాంపస్, రణస్థలం: రణస్థలం మండలం కృష్ణాపురం గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టి.సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెద్దరామినాయుడు, జేసీఎస్ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి, నాయకులు మహంతి చిన్నరామినాయుడు, సర్పంచ్ కంబపు రామిరెడ్డి పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు

గార: ప్రజకిచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. కొర్ని సచివాలయం వద్ద సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీస గోపి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలనులు పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, కొయ్యాన నాగభూషణం, గొల్లంగి వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్‌డీ పి.శ్రీనివాసరావు, గుజ్జల అప్పలరాజు ఉన్నారు.

సీఎం జగన్ రాష్ట్రానికి అవసరం

శ్రీకాకుళం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ఎంతో అవసరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. రాగోలు–2లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి కావాలంటే సీఎం జగన్‌కు అండగా నిలవాలన్నారు. శ్రీకాకుళంలో అభివృద్ధి మంత్రి ధర్మాన ప్రసాదరావుతోనే సాధ్యపడుతోందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్పదివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, సర్పంచ్ గేదెల శంగల్వరావు, యజ్జల గురుమూర్తి ఉన్నారు.

శ్రీకాకుళం పీఎన్ కాలనీ: నగరంలోని చంపాగల్లి వీధిలో కూడా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పాల్గొని సంక్షేమ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు.

శంకరాచార్యుల గొప్పతనం తెలుసుకోవాలి



వక్త బంగారయ్యశర్మను సత్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

● మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం కల్చరల్: ఆదిగురువు శంకరాచార్యుల గొప్పతనం అందరూ తెలుసుకోవాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక బాపూజీ కళా మందిర్‌లో గుజరాతీపేట రాజరాజేశ్వరీ త్రిపుర సుందరీ దేవీ పీఠం, ఉపనిషన్మందిరం సంయుక్త నిర్వహణలో నిర్వహించిన ఆదిగురువు శంకరాచార్య స్తోత్ర వైభవంపై ప్రసంగం ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్తీక మాసంలో మంచి ప్రవచనాల కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పశర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ ప్రసంగిస్తూ.. ధర్మం, త్యాగం, భజగోవిందంలో సత్సంగం గొప్పదనంపై వివరించారు. ముందుగా వక్తను మంత్రి ధర్మాన ఘనంగా సత్కరించారు. అరసవల్లి ఆలయ కమిటీ సభ్యుడు మండవల్లి రవి, మందిరం అధ్యక్షుడు గుమ్మా నగేష్, పీఠం నిర్వాకులు పెంట రామచంద్రశేఖరశర్మ, కార్తికేయ శర్మ, కోమలరావు, పులఖండం శ్రీనివాసరావు, ఎస్.నారాయణమూర్తి, పొట్నూరి వెంకటరావు పాల్గొన్నారు.

ముగిసిన మహాకుంభాభిషేక పూజలు



కలశానికి కుంభాభిషేకం చేస్తున్న రుత్వికులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక కొన్నావీధిలోని రాజరాజేశ్వరి సహిత భీమేశ్వరస్వామి దేవాలయంలో సహస్ర కలశ స్నపన మహా కుంభాభిషేక త్రయాహ్నిక దీక్షా మహోత్సవం సోమవారంతో ముగిసింది. గూడెం గురువు పెంట వెంకట సుబ్రహ్మణ్య శర్మ మహాకుంభాభిషేకాలను ప్రారంభించి ఆలయ గోపుర కలశానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం రెజేటి శ్రీనివాసాచార్యులు, ధర్మపురి గౌరీశంకరశాస్త్రి, వేదపండితుల పర్యవేక్షణలో దంపతులచే కలశానికి అభిషేకాలు చేయించారు. రుద్ర నమక చమక జయాది హోమాలు, మహాపూర్ణాహుతి, తిరువీధి మహోత్సవం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమ నిర్వాహణ కమిటీ సభ్యులు మండవల్లి రవి, ఊణ్ణ అనంత కృష్ణ, కింతలి సాయికృష్ణ, రాకోటి శివసాయి, లాడె వెంకటరమణ, సింహాద్రి లక్ష్మణదాస్, ఆలయ అర్చకులు గంటల పార్వతీశం, శంకరరావు, చినరామమూర్తి, సంతోష్‌కుమార్, సాంబశివరావు, షణ్ముఖ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

అన్నప్రసాదం వితరణ

శ్రీకాకుళం న్యూకాలనీ: కార్తీకమాసం నాలుగో సోమవారం సందర్భంగా నగరంలోని ఏడురోడ్ల జంక్షన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 2,500 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత సూర శ్రీనివాసరావు, ఎన్జీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు పాల్గొన్నారు.

సమర్థవంతంగా కులగణన చేపట్టాలి

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాంగా చేపట్టనున్న కులగణన సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కులగణన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఎంపీడీఓ నిశ్చల, మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై ప్రచారం

శ్రీకాకుళం రూరల్: అర్హులందరూ ఓటు హక్కును కలిగి ఉండాలని రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటు హక్కు నమోదు ప్రక్రియపై సోమవారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్‌లో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.

ఘనంగా నీలమ్మతల్లి వార్షికోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పెద్దబరాటం వీధిలో వేంచేసిన నీలమ్మతల్లి ఆలయ 13వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు బరాటం సాయిరాజ్, అర్చకులు పెంట ప్రసాద్‌శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి క్షీరాభిషేకాలు, అర్చనలు చేశారు.

చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సబ్‌ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావు అన్నారు. ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్, చిలకపాలెంలోని శ్రీశివానీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్, రణస్థలం: గ్రామాల్లో మౌలిక వసతులకు కృషిచేస్తున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. రణస్థలం మండలం పిట్టపాలెంలో నిర్మించిన గ్రావిల్ రోడ్డును సోమవారం ప్రారంభించారు. అరబిందో ఫార్మా లిమిటెడ్, శ్రేయస్, ఆక్సిస్ క్లినికాల్స్ సంస్థలు సామాజిక బాధ్యతల నిధుల నుంచి ఈ రోడ్డు నిర్మించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశ్రమలు సమాజ ప్రగతిలో భాగం కావాలన్నారు. సీఎస్ఆర్ నిధులతో సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పరిశ్రమ మాజమన్య సభ్యులు నిత్యానందరెడ్డి, శరత్‌చంద్రారెడ్డికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. వైస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయకుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెద్దరాము నాయుడు, నాయకులు పిన్నింటి లక్ష్మన్నాయుడు, కరిమజ్జి రమణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎచ్చెర్ల క్యాంపస్: వారసత్వంగా వచ్చిన భూములకు 1–బీలు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో చినరావుపల్లి గ్రామ రైతులు ఫిర్యాదు చేశారు. డీటీ సనపల బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు.

ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేయాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన లాండ్ టైటిల్ చట్టం సామాన్య ప్రజలకు గొడ్డలిపెట్టని.. దీన్ని తక్షణం రద్దు చేయాలని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా కోర్టు నుంచి జిల్లా పరిషత్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్పందనలో జిల్లా రెవెన్యూ అధికారికి ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పొన్నాడ రాము, గ్రంథాలయ కార్యదర్శి, ఎం.భవానీ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమా మహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేస్తున్న నాయకులు

జి.సిగడాం: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల పరిషత్ ప్రత్యేకాహ్వాతుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి అన్నారు. జి.సిగడాం ఆర్‌బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. రైతులు పండించే ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఆర్‌బీకేల్లో పని చేస్తున్న సిబ్బంది రైతులుకు అందుబాటులో ఉంటారన్నారు. వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, ఏడీఏ వద్దాది శ్రీనివాసరావు, ఏఓ వై.శారద, డీసీఎంఎస్ సీఈఓ భాస్కరరావు, మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.